తెలంగాణ

TELANGANA MUCHATLU

# ముచ్చట్లు

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం - 13 - మే - 2025 | సంపుటి : 2 | సంచిక : 352 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## భారీ దాడితో ప్రపంచానికి సందేశం

### ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశాం: ప్రధాని మోదీ



- ఆపరేషన్ సిందూర్ – ఉగ్రవాదంపై భారత్ ధీటైన ప్రత్యుత్తరం
- ఉగ్రదాడి తర్వాత దేశమంతా ఒక్కటైంది
- భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ
- పాక్ భయంతో శరణు
- పాక్ అణ్వాయుధ బెదిరింపులకు కఠిన హెచ్చరిక
- మేక్ ఇన్ ఇండియా ఆయుధాల విజయమే
- శాంతి మార్గమే మన ఆదర్శం
- బుద్ధపూర్ణిమ సందర్భంగా శాంతి మార్గాన్ని గుర్తు చేసిన మోదీ

వివరాలు 2లో..

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై భారత్ విజయం

### ఆపరేషన్ సిందూర్‌పై త్రిసేనా వెల్లడి



- పౌరులపై ప్రభావం లేకుండా ఉగ్రవాద స్థావరాలపై దాడులు
- విశిష్ట సాంకేతికతతో ఉగ్రవాదంపై భారత్ ఎదురుదెబ్బ
- పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టిన భారత్
- జైష్, లష్కరే నేతలతో గందరగోళం – పాక్ కుట్ర భగ్నం
- పహల్గాం దాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి
- తిరుగు లేకుండా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ పనిచేసింది
- తీరప్రాంతాల్లో నౌకాదళం కీలకపాత్ర
- సైన్యానికి, శాస్త్రవేత్తలకు ప్రశంసలు

వివరాలు 2లో..



## టారిఫ్ వార్‌కు 90 రోజులు బ్రేక్..

### అమెరికా – చైనా మధ్య కుదిరిన ఒప్పందం


(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

అమెరికా, చైనా మధ్య సంచలన ఒప్పందం కుదిరింది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న టారిఫ్ వార్‌కు రెండు అగ్రదేశాలు ఫుల్‌స్టాప్ పెట్టేశాయి. అయితే ఇది కేవలం 90 రోజులు మాత్రమే. 90 రోజుల పాటు సుంకాలను నిలిపివేసి, పరస్పర సుంకాలను తగ్గించడానికి అంగీకరించాయి. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. అమెరికా ప్రెసిడెంట్‌గా ట్రంప్ ఎన్నికైన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలను అమాంతం పెంచేశాడు. దీంతో వరల్డ్ మార్కెట్స్ కుదేలయ్యాయి. అమెరికా సైతం ఆర్థిక మాంద్యం వైపు అడుగులు వేస్తుందని నిపుణులు వార్నింగ్ ఇవ్వడంతో ట్రంప్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. అయితే చైనాపై మాత్రం మూడు రెట్ల రెట్టింపు సుంకాలను బాదాడు. అనంతరం చైనా కూడా అమెరికాపై మూడు రేట్ల సుంకాలను పెంచడంతో ఇరు దేశాల మధ్య ట్రేడ్ వార్ జరిగింది. కాగా ఎవరూ ఉహించని విధంగా ఈ రోజు అమెరికా, చైనా మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి.

## యుద్ధం అంటే రొమాంటిక్‌గా ఉండదు.. బాలీవుడ్ సినిమా అంతకన్నా కాదు

### భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవాణే కౌంటర్


(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)



భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరు దేశాల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే, దీనిపై కొంత వ్యతిరేకత ఎదురవుతున్న వేళ భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదని, ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. దౌత్యానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నరవణె.. కాల్పుల విరమణ ఒప్పందంపై మాట్లాడారు. ''యుద్ధం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే పౌరుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. షెల్లింగ్‌ను చూడగానే చిన్న పిల్లలు సైతం రాత్రి పూట సురక్షిత ప్రాంతాలకే పరిగెత్తాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రియమైన వారిని కోల్పోతే ఆ ఆవేదన తరతరాలను వెంటాడుతుంది'' అని ఆర్మీ మాజీ చీఫ్ తెలిపారు. ''యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు. ఇదేం బాలీవుడ్ సినిమా కాదు. చాలా తీవ్రమైన అంశం. యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి. అందుకే ప్రధాని మోదీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారు. తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా.. దాన్ని నివారించేందుకే మనం మొగ్గు చూపాలి. ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నారు. సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా.. యుద్ధానికి వెళ్లేందుకు నేను సిద్ధమే. కానీ, దౌత్యాన్ని తొలి అవకాశంగా ఎంచుకుంటా. చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటా'' అని నరవణే వ్యాఖ్యానించారు.

## పాకిస్థాన్ మరోసారి కాల్పుల ఉల్లంఘన- డ్రోన్ల దాడి

### అడ్డుకున్న భారత్ రక్షణ వ్యవస్థ



(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

భారత్, పాకిస్థాన్ మధ్య సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ చర్చలు ముగిసిన కొద్దిసేపటికే దాయాది కవ్వింపు చర్యలకు దిగింది. మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూకశ్మీర్ సాంబా సెక్టార్‌లో పాక్ నుంచి డ్రోన్లు దూసుకొచ్చాయి. ఆ డ్రోన్లను భారత క్షిపణి రక్షణ వ్యవస్థ కుప్పకూల్చింది. ప్రస్తుతం సాంబా సెక్టార్‌లో అధికారులు బ్లాక్ అవుట్‌ను అమలు చేస్తున్నారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత పాకిస్థాన్ ఈ కవ్వింపు చర్యలకు పాల్పడింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే ఉన్నట్లు సైన్యం పేర్కొంది. ప్రస్తుతం డ్రోన్లు ఏమి లేవని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పింది. సాంబా, కతువా, రాజోరి, జమ్ములో బ్లాక్ అవుట్ అమల్లో ఉంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సోమవారం వైష్ణో దేవి భవన్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భవనంతో పాటు, వైష్ణో దేవి వెళ్ళే మార్గంలో కూడా లైట్ల నిలిపివేసినట్లు సైనిక వర్గాలు పేర్కొన్నాయి. దీంతో జమ్ముకశ్మీర్‌తో పాటు పంజాబ్‌లో బ్లాక్ అవుట్ చేశారు. దిల్లీ నుంచి అమృత్ సర్ విమానాన్ని కూడా దారి మళ్లినట్లు తెలిపారు.

## మే 17 నుంచి ఐపీఎల్ పునః ప్రారంభం


(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)




భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్‌ను బీసీసీఐ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. పరిస్థితులు కాస్త చక్కబడటంతో ఐపీఎల్ (IPL) 2025లో మిగిలిన 17 మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను బోర్డు విడుదల అయింది. మే 17 నుంచి మ్యాచ్‌లు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఫైనల్‌తో సహా లీగ్ స్టేజ్‌లో 13, ప్లేఆఫ్స్ 3 మ్యాచులు జరగనున్నాయి. మొత్తం ఆరు వేదికల్లో (బెంగళూరు, జైపూర్, దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ, అహ్మదాబాద్) మ్యాచ్‌లు జరుగుతాయి. భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం బీసీసీఐ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. మే 29 క్వాలిఫయర్ 1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు. అయితే, ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలు ఇంకా ఖరారు చేయలేదు.

వివరాలు 8లో..

## రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లి



టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పారు. తాజాగా రిటైర్‌మెంట్ ప్రకటిస్తూ ఇన్‌స్టాలో భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. భారత్ తరఫున కోహ్లీ దాదాపు 14 ఏళ్ల పాటు టెస్టులకు ప్రాతినిధ్యం వహించారు. ఇది తనకెంతో గర్వకారణమని కోహ్లీ చెప్పారు. తన కెరీర్‌లో కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లు ఆడి 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలతో మొత్తం 9,230 పరుగులు చేశారు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడారు.

8 లో..

## 3 లక్షల కోట్ల పెట్టుబడులు.. లక్షకు పైగా ఉద్యోగాలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




- హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు – గ్లోబల్ ఈవెంట్‌లకు కేంద్రంగా తెలంగాణ
- తెలంగాణ రైజింగ్ కార్యాచరణ – లక్ష్యంగా ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ
- సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్స్, తయారీ రంగాల్లో హబ్‌గా హైదరాబాద్
- పోలీసింగ్ నుంచి పన్ను వసూళ్ల వరకు తెలంగాణ నంబర్ వన్
- 66 లక్షల మహిళలకు సాధికారత – యువతకు వ్యాపార నిధులు
- ట్రాన్స్‌జెండర్లకు సేవా అవకాశాలు – సమానత్వానికి రాష్ట్రం నిదర్శనం
- ఫ్యూచర్ సిటీ, ఏఐ నగరం, స్పోర్ట్స్ యూనివర్సిటీలు.. ఆధునిక తెలంగాణకు దారితీసే ప్రాజెక్టులు ఫలవంతంగా సాగుతున్నాయి : సీఎం

వివరాలు 3లో..



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలను తెలియజేశారు. శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసిన సందర్భంగా ప్రధానంగా మంత్రివర్గ విస్తరణపైనే చర్చ కొనసాగినట్లుగా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ, మంత్రుల ప్రమాణ స్వీకారం, వారికి శాఖల కేటాయింపులు కూడా ఉండే అవకాశం ఉంటుందని సమాచారం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి 12 మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరుగురికి కేబినెట్‌లో చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో మరో నలుగురికి మాత్రమే చోటు కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో ఇద్దరికి కొద్దికాలం తర్వాతనే అవకాశం లభించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.



## బుద్ధవనానికి అందాల తారలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:

దాదాపు 120 దేశాల సుందరీమణులు. రకరకాల దేశాల శీతోష్ణస్థితులు... రకరకాల స్కిన్‌టోన్‌లు. వివిధ రకాల ఆకృతులు. వారందరికీ ఒక్కొక్కరిది ఒక్కో కథ! ఆత్మవిశ్వాసమే ఆభరణంగా.. ప్రతిభ, బ్యూటీ విత్ పర్పస్ ప్రధాన అర్హతలుగా తెలంగాణలో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన ఆ సుందరీమణుల్లో రొజుకొకరి పరిచయం ఇక్కడ. ఈరోజు మిస్ జపాన్ కియానా తుమీత గురించి ఆమె మాటల్లోనే.. నేను ప్రకృతి వైపరీత్యాల మీద పీహెచ్‌డీ చేస్తున్నాను. అంతకుముందు కేంబ్రిడ్జ్, ఎడింబరో యూనివర్సిటీల్లో విమెన్ లీడర్‌షిప్ మాస్టర్ డిగ్రీ చేశాను.

మిగతా 2లో..



## బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ఒకరు స్క్రిప్ట్ రాస్తారు.. మరొకరు డెలివరీ చేస్తారు
- సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ ఇవ్వలేని స్థితి
- గత ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించిన పాలనపై విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో ముందడుగు
- మున్నేరు బాధితులందరికీ రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు
- త్వరలోనే అందరికీ పరిహారం
- పేదలకు ఇళ్లు, స్థలాల హామీ

వివరాలు 2లో..

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# భారీ దాడితో ప్రపంచానికి సందేశం

## ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశాం: ప్రధాని మోదీ

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

'మా తల్లుల నుదుటున సిందూరం చెరిపేస్తే ఏం జరుగుతుందో చేసి చూపించాం' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై తొలిసారి ప్రధాని మోదీ సోమవారం సాయంత్రం 8గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించారు. మోదీ తన ప్రసంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కౌంటర్ ఇచ్చారు. ఉగ్రవాదం,వాణిజ్యం కలిసి సాగలేవు' అని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయి.భారత సైన్యానికి,సైంటిస్టులకు నా సెల్యూట్. పహల్గాంలో ఉగ్రవాదుల అరాచకం ప్రపంచాన్ని కలిచి వేసింది. పహల్గాం ఘటన నన్ను వ్యక్తిగతం కలిచివేసింది. మా తల్లుల నుదుటున సిందూరం చెరిపేస్తే ఏం జరుగుతుందో చేసి చూపించాం.ఉగ్రవాదులు కలలో కూడా దాడిని ఊహించి ఉండరు

పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకుల్నిటార్గెట్ చేశారు. ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేసేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం. ఆపరేషన్ సిందూర్ అంటే పేరు కాదు, ఆవేదన. ఆపరేషన్ సిందూర్ అంటే ప్రతిజ్ఞ. ఏడో తేదీన తెల్లవారున ఈ ప్రతిజ్ఞ నెరవేరడం ప్రపంచమంతా చూసింది. పహల్గాం ఘటన తర్వాత దేశం మొత్తం ఒక్కటైంది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టింది.

భారత సైన్యం ఉగ్రవాదుల ట్రైనింగ్ సెంటర్లను ధ్వంసం చేసింది. భారత డ్రోన్లు ఉగ్రవాదుల స్థావరాల్ని మట్టిలో కలిపేశాయి. వందమంది కరుడుగట్టిన ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపాం. భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషించింది. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ బెంబేలెత్తిపోయింది. పాక్ గుండెలపై భారత సైన్యం దాడి చేసింది. భయంతో,రక్షణ కోసం పాకిస్తాన్ ప్రపంచ దేశాలను ఆశ్రయించింది

ఈ నెల 10 భారత్ డీజీఎంవోను పాక్ శరణుగోరింది. మరోసారి ఉగ్రవాద చర్యలకు పాల్పడబోమని,సైన్యంపై కాల్పులు జరపొద్దని ప్రాధేయపడింది. 3రోజుల్లో పాక్‌పై ఊహకందని విధంగా దాడి చేశాం. ఎడారి,కొండలు,ఆకాశంలో పాక్‌ను వదిలిపెట్టలేదు. యుద్ధరంగంలో ప్రతిసారి పాక్‌ను మట్టికరిపించాం. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌ను ఓడించాం.

అణ్వాయుధాల బ్లాక్ మెయిల్‌ను ఇక సహించేది లేదు. పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది.. అదే ఉగ్రవాదం చేతిలో అంత



మవుతుంది. ఈ యుద్ధంలో మేకిన్ ఇండియా ఆయుధాలు బాగా పనిచేశాయి. చనిపోయిన ఉగ్రవాదుల్ని చూసి పాక్ ఆర్మీ ఆఫీసర్లు కన్నీళ్లు పెట్టుకున్నారు. దీన్ని బట్టి పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ ఆర్మీ ఆఫీసర్లు ఉన్నారని అర్థమవుతుంది. ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశాం. భవిష్యత్‌లో పాక్ చర్యను బట్టి భారత్ అదే స్థాయిలో స్పందిస్తోంది.

ఉగ్రవాదం,వాణిజ్యం కలిసి సాగలేవు. నీరు, రక్తం కలిసి పారలేవు. పాక్‌తో చర్చించాల్సింది పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే. మన ఐక్యతే.. మన శక్తి.ఈ రోజు బుద్ధపూర్ణిమ. బుద్ధుడు మనకు శాంతి మార్గాన్ని చూపాడు.అదే మనకు ఆదర్శం అంటూ ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య మూడురోజుల పాటు భీకర కాల్పులు జరిపాయి. భారత్ జరిపిన భీకర దాడులకు పాకిస్తాన్ తోక ముడిచింది. కాల్పులు జరపొద్దంటూ భారత్‌ను ప్రాధేయపడింది. కాల్పుల విరమణతో ఇరుదేశాల మధ్య దాడులు ఆగిపోయాయి.

# బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలని, ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారని, ఢిల్లీ స్థాయిలోనే మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధనిక రాష్ట్రం అంటూ గత పాలకులు షో చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లోగుట్టు మొత్తం బయట పడిందన్నారు. తినడానికి తిండి లేకున్నా మీసాలకు సంపెంగ నూనె రాసి ప్రజలను మభ్య పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**యథార్థ పరిస్థితినే సీఎం చెప్పారు..**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా చూసి బాబాదేసిందని, దాదాపు 8 లక్షల 19 కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. ఆ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారని, ఈ రోజు ఉన్న పరిస్థితిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు తెలియాలనే చెప్పారని అన్నారు. ఇంటి పెద్దగా కుటుంబాన్ని సక్రమంగా నడిపించే ప్రయత్నం చేస్తున్నామని, క్యాన్సర్ సోకితే ఒప్పుకోవాలని బయటకు తెలియకపోతే రోగం ముదురుతుందని పేర్కొన్నారు. ఇదే నిజాన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా ఒప్పుకోవాలని సూచించారు.

**విమర్శలకు హద్దుండాలి..**

పొద్దున లేస్తే అధికార కాంగ్రెస్ పార్టీ మీద ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు పనులు తాము పూర్తిచేస్తే కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లుకుంటుందన్న బీఆర్ఎస్ నేతల మాటలకు పొంగులేటి గట్టి కౌంటర్ ఇచ్చారు. 90 శాతం పనులు పూర్తిచేస్తే ఇంకా 40 శాతం పనులు ఎలా మిగిలి ఉంటాయని ప్రశ్నించారు. కనీసం డ్రైరన్ కూడా చేయని బీఆర్ఎస్ నాయకులు మోటార్లు బిగించారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మేం తప్ప ఎవరూ ఏమి చేయలేదనే బావనలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, చివరకు గాలిని కూడా మేమే కనుగొన్నామని అంటారేమోనని ఎద్దేవా చేశారు. గాలిని, నీటిని, ప్రజలు తినే ఆహారాన్ని మేమే కనుగొన్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు. విమర్శలు చేయాలి తప్పు కాదు..కానీ చేసే విమర్శ సోయీపసొంపుతో ఉండాలన్నారు.

**కుట్రలు జరుగుతున్నాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రెడిట్ రావద్దని విపక్షాలు కుట్రలకు పాల్పడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరవెనుక ఉండి కొందరు రైతులను ఉసిగొలుపుతున్నారని ప్రతిపక్ష నాయకులపై ధ్వజమెత్తారు. ఎవరెవరు కుట్రలకు పాల్పడుతున్నారో అన్ని విషయాలు అధికారుల వద్ద పూర్తి సమాచారంతో ఉందన్నారు. ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని, ఇకనైన సక్రమంగా మసలుకోవాలని హితవు పలికారు.

**రివర్ ఫ్రంట్ కాలనీతో భరోసా..**

గతేడాది అకాల వర్షాలకు మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో నివాసముండే వేలాది కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి సహా అనేక మంది మంత్రులు మున్నేరు బాధితులను పరామర్శించి, ఆదుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగం చేశామన్నారు. తక్కువ ధరకు వస్తుందని ఇక్కడ భూములు కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకున్న పేదలకు రిటైనింగ్ వాల్ తో భరోసా ఉంటుందన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరుగకుండా రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు కల్పిస్తామని చెప్పారు. 450 నుంచి 500 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు అందులో స్థానం కల్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా జీవో ఇచ్చి వదిలేస్తే రిటైనింగ్ వాల్ ప్రియారిటీని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు వైపులా 17 కిలోమీటర్ల మేర భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రిటైనింగ్ వాల్ కు రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం కూడా చేపడుతామని వెల్లడించారు. మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో భూములున్న ఆసాములు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదల పక్షాన ఉంటుందన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై భారత్ విజయం

## ఆపరేషన్ సిందూర్‌పై త్రిసేనా వెల్లడి

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు.

దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు.

జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు.

తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు.

శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన




శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. పాకిస్తాన్‌లో జరిగిన దాడులకు ఆ దేశ ఆర్మీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పాకిస్తాన్‌లో భారత్ జరిపిన దాడులకు సంబంధించిన ఆధారాలను దేశ ప్రజల ముందు ఉంచుతున్నామని తెలిపారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు.

అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించామని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# బుద్ధవనానికి అందాల తారలు


(మొదటి పేజీ తరువాయి)



ఒక బిజినెస్ చానల్‌లోఎకనమిక్ న్యూస్ యాంకర్‌గా పనిచేస్తున్నాను. నా టాలెంట్ విషయాలకు వస్తే నేను జపనీస్ కాలిగ్రాఫర్‌ని. అందులో నాకు మంచి పేరుంది. ఎలక్ట్రిక్ ఫ్లూట్ కూడా వాయిస్తాను. ఈ పోటీల్లో టాలెంట్ రౌండ్‌లో ఎలక్ట్రిక్ ఫ్లూట్‌నే పెర్ఫార్మ్ చేయబోతున్నాను. ప్రకృతి గౌరవిస్తూ వైపరీత్యాలు రాకుండా జాగ్రత్తపడటం, ఒకవేళ ప్రకృతివైపరీత్యాలు సంభవిస్తే వాటిని ఎలా ఎదుర్కోవాలో పిల్లలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తుంటాను. నా అందంతో ఈ ప్రయోజనాన్ని సాధించాలనుకుంటున్నా! ప్రకృతి వైపరీత్యాల పట్ల పిల్లలకు అవేర్‌నెస్ కల్పించడం! స్త్రీ, పురుష వివక్ష విషయానికి వస్తే.. దానికి జపాన్ కూడా అతీతమేమీ కాదు. చదువుకు సంబంధించి అమ్మాయి, అబ్బాయిలకు సమాన అవకాశాలున్నప్పటికీ.. లీడర్‌షిప్ విషయంలో మాత్రం పురుషులదే ఆధిపత్యం. ఆ అంతరం చాలా ఎక్కువ. వేతనాల్లో కూడా ఆ గ్యాప్ కనపడుతుంది. సమానమైన పనికి మహిళలకన్నా పురుషులకే వేతనాలు ఎక్కువ. డిసిప్లిన్, పని విషయాల్లో ప్రపంచంలోని ప్రతిదేశం జపాన్ వైపు చూస్తుందేమో కానీ.. టెక్నికల్ జాబ్స్ విషయంలో మాత్రం మేము ఇండియాను అప్రిషియేట్ చేస్తాం. కొత్తగా వచ్చిన ఏ టెక్నికల్ చేంజ్‌ను అయినా ఇట్టే గ్రహించి, అడాప్ట్ చేసుకుని రాణిస్తున్నారు. ఇండియాలో జరుగుతున్న క్రైమ్ గురించి వార్తల్లో విన్నప్పుడు కొంచెం నెర్వస్ ఫీలయ్యాను. కానీ ఈ పోటీల కోసం ఇక్కడ ల్యాండ్ అయ్యి, ఇక్కడి మనుషులు, వాళ్లిచ్చే మర్యాద అవన్నీ చూశాక ఆ నెర్వస్‌నెస్, భయాలు అన్నీ పటాపంచలయ్యాయి. ఇక్కడికి రావడానికి నాకు దుబాయ్‌లో కనెక్టింగ్ ఫ్లయిట్ ఉండింది. అక్కడ బోర్డింగ్‌లో నా లగేజ్‌తో అవస్థపడుతుంటే ఒక ఇండియన్ జెంటిల్‌మన్ నాకు చాలా హెల్ప్ చేశాడు. అప్పుడే నాకు ఇండియా మీద గౌరవం రెట్టింపయింది. ఈ దేశానికి సంబంధించి నాకు ఇష్టమైన మరోవిషయం.. ఎర్రటి బొట్టు. ఈ పాజెంట్‌లో ఒకరోజు నేను చీర కట్టుకుని, ఎర్రటి బిందీ పెట్టుకోవాలనుకుంటున్నాను. ఇండియాకు, జపాన్‌కున్న మరో సామ్యం.. బౌద్ధం. మేము ఫాలో అవుతున్న బౌద్ధానికి, ఇక్కడికి వ్యత్యాసమున్నప్పటికీ బౌద్ధం ఈ దేశంతో మాకో కనెక్టివిటీని పెంచింది. ఇక్కడి ఆధ్యాత్మికతకు నేను ఫిదా అయ్యాను. బ్యూటీ పాజెంట్ విషయానికి వస్తే చాలా దేశాల్లో ఉన్నట్టే జపాన్‌లోనూ.. అందాల పోటీలు అంటే స్కిన్ షో తప్ప మరోటి కాదనే అభిప్రాయం, అపోహ ఉన్నాయి. కానీ బ్యూటీ విత్ పర్పస్ అనే ఐడియా నాకు నచ్చి.. పోటీల్లో పాల్గొంటున్నాను. సిస్టర్‌హుడ్ క్రియేట్ చేయడానికి ఇదొక వేదిక. సన్నగా ఉన్నామా.. లావుగా ఉన్నామా.. తెల్లగా ఉన్నామా.. నల్లగా ఉన్నామా అని కాదు.. అదసలు విషయమే కాదు. డజంట్ మ్యాటర్. ఎంత కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నదే మ్యాటర్. అందుకే నా దృష్టిలో ఆత్మవిశ్వాసమే అసలైన అందం!







# 3 లక్షల కోట్ల పెట్టుబడులు.. లక్షకు పైగా ఉద్యోగాలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరు పొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందని ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఇవాళ హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త క్యాంపస్ ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో హైదరాబాద్ దూసుకుపోతోందని హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని.. మన విజయాలను ప్రపంచానికి చూపాలని పిలుపునిచ్చారు.

నిరుద్యోగులకు తమ ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఇంకా అనేక రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌కు హబ్‌గా మారిందన్నారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందన్నారు. నగరంలో అనేక ప్రముఖ కంపెనీలు తమ క్యాంపస్ లను విస్తరిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు.


డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామన్నారు. 2025లో దావోస్‌లో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని సీఎం చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. రాష్ట్రం పోలీసింగ్, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్ గా ఉందని వెల్లడించారు. 66 లక్షల మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు.

# ఎస్‌బీఐకి రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా..?




రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. నిబంధనలను పాటించనందుకు బ్యాంకులు మరియు చీదీఖీజ లపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తూనే ఉంది. కొన్ని రోజుల క్రితం ఆర్‌బిఐ ఇండియన్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. ఈ విషయానికి సంబంధించిన వార్తలు ఏమిటంటే ఈసారి నిబంధనలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. కొన్ని లోపాల కారణంగా బ్యాంకులపై ఈ చర్య తీసుకుంది. ఈసారి ుాదీI పై RదీI రూ.1,72,80,000 జరిమానా విధించింది. దీనికి ముందే ుాదీI కి సెంట్రల్ బ్యాంక్ జరిమానా విధించింది. ఈసారి కూడా కొన్ని నియమాలను పాటించనందుకు ుాదీI కి ఈ జరిమానా విధించింది ఆర్బీఐ. వీటిలో 'రుణాలు, అడ్వాన్సులుచట్టబద్ధమైన, ఇతర పరిమితులు', 'కస్టమర్ రక్షణ అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీల లో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం' 'బ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలను తెరవడం వంటివి ఉన్నాయి. బ్యాంకు కస్టమర్లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రశ్నించనందుకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీనితో పాటు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై ఆర్‌బిఐ రూ. 1 కోటి జరిమానా కూడా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 నిబంధనలను పాటించనందుకు ఈ జరిమానా విధించింది. నిబంధనలను పాటించనందున కూడా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది. రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ఇటువంటి జరిమానా చర్యలు తీసుకుంటుంది. ఈ రకమైన చర్య బ్యాంకు కస్టమర్లపై ఎటువంటి ప్రభావం చూపదు. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మునుపటిలాగానే కొనసాగుతాయి.

# సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?



ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు.సెకండ్ హ్యాండ్ కారు కొనడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చాలా పొదుపుగా, సౌకర్యవంతంగా ఉంటుంది. అయితే, ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు ప్రజల మనస్సులలో అనేక భయాలు ఉంటాయి. ఉదాహరణకు భారీ మొత్తాన్ని చెల్లించాల్సి రావడం లేదా చట్టపరమైన చర్యల భయం వంటివి. సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఆ 5 విషయాల గురించి తెలుసుకుందాం. మీరు సెకండ్ హ్యాండ్ కారు కొన్నప్పుడల్లా తొందరపడి ఏ కాగితాన్ని విస్మరించకండి. కారు గుర్తించి అన్ని వివరాలు తెలుసుకోండి. కారు ఎప్పుడూ ఎటువంటి చట్టపరమైన సమస్యలలో చిక్కుకోలేదని నిర్ధారించుకోండి. బీమాను మీ పేరుకు బదిలీ చేయించుకోండి. కారుకు ఎటువంటి చెల్లింపులు లేవని నిర్ధారించుకోండి. చాలా సార్లు టెస్ట్ డ్రైవ్ సమయంలో కారు మంచి స్థితిలో ఉన్నప్పటికీ తరువాత సరిగ్గా నడపలేరు. అటువంటి పరిస్థితిలో కారు నిపుణుడిని సంప్రదించి ఇంజిన్, బ్రేక్‌లు, పెట్రోల్ ట్యాంక్, టైర్లను తనిఖీ చేయండి. ప్రజలు తమ కారును అమ్మడానికి తరచుగా ఓడోమీటర్‌ను ట్యాంపర్ చేస్తారు. కొంత సమయం తర్వాత కారు మంచి మైలేజీని ఇవ్వడం లేదని మీరు గ్రహిస్తారు. విక్రేతలు తరచుగా ఇలాంఇవి దాచి పెడతారు. అందుకే సర్వీస్ సెంటర్‌లో మైలేజీని తనిఖీ చేసుకోండి. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా మంచి డీల్స్ కోసం చూడండి. తరచుగా ఉత్సాహంలో ప్రజలు ఎక్కువ డబ్బు చెల్లించి తరువాత పశ్చాత్తాపపడతారు. అందుకే ఆన్‌లైన్ మార్కెట్‌ను కూడా తనిఖీ చేయాలి. ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. నమ్మదగిన ప్రదేశం నుండి మాత్రమే కారు కొనండి.

# భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్



భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. అమెరికా చైనా వాణిజ్య చర్చలు, రష్యాఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలు ఇందుకు తోడయ్యాయి. దీంతో మన సూచీలు ఆకాశమే హద్దుగా పైకెగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకు పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది.

భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ సెన్సెక్స్ ఆరంభంలోనే 80,803.80 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,454.47) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు కూడా 4 శాతం మేర రాణించాయి.

భారత్‌పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గడం మదుపర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికాచైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయి. ఇరు దేశాలు తమ తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. 90 రోజుల పాటు ఇవి అమల్లో ఉంటాయి. భౌగోళిక అనిశ్చితులు సద్దుమణిగిన నేపథ్యంలో రియల్టీ, మెటల్, ఆటో షేర్లు రాణించాయి. మన మార్కెట్లు భారీగా పెరగడంలో ఇవి దోహదపడ్డాయి. భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ కూడా విదేశీ సంస్థాగత మదుపర్ల కొనుగోళ్లు మన ఈక్విటీ మార్కెట్‌లో కొనసాగాయి. ఇవి పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి.

## బిల్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్‌గేట్స్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం.. బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం రూ.9 లక్షల కోట్లు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.

## వాట్సాప్‌లోనూ ఎల్ఐసి ప్రీమియం చెల్లింపులు




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా ప్రీమియం చెల్లింపులు మరింత సులభతరం చేయడానికి వీలుగా వాట్సాప్ బోట్ సేవలను ఆవిష్కరించింది. దీంతో పాలసీదారులు మరింత సౌకర్యంగా చెల్లింపులు జరిపేందుకు వీలుంటుందని ఎల్ఐసి పేర్కొంది. పోర్టల్‌లో రిజిస్టర్ కస్టమర్ నుంచి వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ పాలసీదారుడికి సంబంధించి మొత్తం వివరాలు వెంటనే రానున్నాయని ఎల్ఐసి సిఇఒ, ఎండి సిద్దార్థ మోహంతి తెలిపారు. ఇలా వచ్చిన వివరాల ఆధారంగా యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డు ద్వారా ప్రీమియం చెల్లింపులు జరుపుకోవచ్చునన్నారు. దీంతో తమ బీమా ప్రీమియం చెల్లింపులు జరిపేందుకు మరో ప్రత్యామ్నాయం లభించినట్లయ్యిందని పేర్కొన్నారు.

## యెస్ బ్యాంక్‌లో జపాన్ కంపెనీకి 20%




ప్రయివేటు రంగంలోని యెస్ బ్యాంక్‌లో 20 శాతం వాటాను స్వాధీనం చేసుకోవడానికి జపాన్‌కు చెందిన మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్ఎంబిసి) ముందుకు వచ్చింది. యెస్ బ్యాంక్‌లోని తమ ఈ వాటాను ఎస్ఎంబిసికి విక్రయిస్తున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)తో పాటు మరో 7 బ్యాంకులు తెలిపాయి. ఈ విక్రయం అనంతరం యెస్ బ్యాంక్‌లో ఎస్ఎంబిసి అతిపెద్ద వాటాదారుగా నిలువనుంది. ఈ ఒప్పంద విలువ రూ.13,483 కోట్లుగా ఉంది. దేశీయ బ్యాంకింగ్ రంగంలో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద విదేశీ పెట్టుబడి లావాదేవీ కావడం విశేషం. ఇందులో ఎస్‌బిఐకి చెందిన 13.19 శాతం వాటాను రూ.8,889 కోట్లకు విక్రయిస్తోంది. మిగిలిన 6.81 శాతం వాటాను యాక్సిస్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లు రూ.4,594 కోట్లకు అమ్మనున్నాయి. ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న యెస్ బ్యాంక్‌ను ఆదుకోవడానికి 2020 మార్చిలో ఎస్‌బిఐ సహా 8 బ్యాంక్‌లు వాటాలను కొనుగోలు చేశాయి. ఇందులో ఏకంగా ఎస్‌బిఐ రూ.6,050 కోట్లతో 49 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది. యెస్ బ్యాంక్‌లో 13.19 శాతం వాటాకు సమానమైన 413.44 కోట్ల షేర్లను రూ.8,888.97 కోట్లకు విక్రయించేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆఫ్ ద సెంట్రల్ బోర్డు ఆమోదం తెలిపిందని ఎస్‌బిఐ వెల్లడిరచింది. ఈ లావాదేవీ అనంతరం ఎస్‌బిఐ వాటా 10.81 శాతానికి తగ్గనుంది.

మంగళవారం-13- మే 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలి

- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పిల్లలు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందు కోసం తమ శాయ శక్తుల కృషి చేయాలని సూచించారు. అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని తెలిపారు.పిల్లలు సంస్కారాని పెంపొందించుకుని జీవితంలో చక్కటి స్థానంలో స్థిరపడాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్మీడియట్,పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన సాయి శరణ్య,శ్రీచరణ్,భార్గవి,అమూల్యశ్రీ, లను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,మారోజు తిరుపతయ్య, యాదగిరి, గౌరవాధ్యక్షులు, బైరోజు చంద్ర శేఖర్,సూర్యనారాయణ,మాజీ కౌన్సిలర్,బ్రహ్మచారి,డా.శ్యాం సుందర్,అరవింద్,ప్రకాష్, రామ్మోహన్, శ్రీనివాసాచారి, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

"మాటలు కాదు, పనులు చేయడమే నాకు తెలుసు. అసత్య ప్రచారాలు చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు," అని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆస్పత్రి, కార్యాలయాల నిర్మాణం చూసి అయినా అసత్య ఆరోపణలు చేసే వారు నిజాన్ని గ్రహించాలని పిలుపునిచ్చారు. "800 కోట్లు కాదు, 8 పైసలు తేలేదంటూ విమర్శలు చేయడం బాధాకరం," అన్నారు. ఈ సందర్భంగా బంజారా భవన్, ఆస్పత్రి నిర్మాణాలకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని 77 కోట్లతో అన్ని గిరిజన తండాలకు రహదారులు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 20 తండాలకు 38 కిలోమీటర్ల బీటి రోడ్లు వేశారు.గిరిజనులకు ప్రత్యేకంగా 2 కోట్లతో బంజారా భవన్, 1.6 కోట్లతో ఎనిమిది కొత్త తండాలకు పంచాయతీ భవనాలు మంజూరు చేయించామని చెప్పారు. 63 లక్షలతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణం ప్రారంభమయ్యిందని వివరించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 70 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, వీటన్నిటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, డిగ్రీ కళాశాల, రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. "అసత్య ప్రచారాలకు తలొగ్గం, అభివృద్ధే ధ్యేయం," అంటూ నియోజకవర్గ ప్రజలు గర్వంగా తల ఎత్తుకునే విధంగా అభివృద్ధిని సాధిస్తానని కడియం శ్రీహరి ధృఢంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# సింగరేణి బిసి, ఓ.బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి బిసి మరియు ఓ.బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో సింగరేణి బీసీ, ఓ బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ, ఓ బీసీ అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, నరేందర్, శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రెసిడెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణిలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం మరియు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్ పాలసీలు, రోల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి వివరించారు. సింగరేణిలో బీసీ, ఓ బీసీ చీఫ్ లైసెన్ ఆఫీసర్, సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో లైసెన్ ఆఫీసర్లను నియమించారు అని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో అధికారికంగా అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో మహాత్మ జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించుటకు సహకరించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లకు , అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణిలో బీసీ, ఓ బీసీ అసోసియేషన్ బలోపేతానికి ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి కృషి చేయాలని కోరారు. సింగరేణిలో బీసీ, ఓ బీసీ ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి బీసీ, ఓ బీసీ అసోసియేషన్ ఎల్లప్పుడు ఉద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. అనంతరం సత్తుపల్లి బీసీ, ఓ బిసి ఉద్యోగులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావును ఘనంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి, సత్తుపల్లి డిస్పెన్సరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా వైశాఖ పౌర్ణమి రథోత్సవం

**పాలకుర్తి తెలంగాణ ముచ్చట్లు:**

వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అధికారులు సోమవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకుల మంత్రోత్సవాల నడుమ ఉదయం 5 గంటల ప్రాంతంలో ఉత్సవ గ్రహమూర్తులను రథముపై ఏర్పాటు చేసి రంగురంగుల పూలతో అలంకరించారు. అనంతరం వాహన సేవకులు (పద్మశాలి కులస్తులు) రథోత్సవాన్ని తీసుకుని ఆలయం నుండి గుడివాడ చౌరస్తా మీదుగా బొడ్రాయి, రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఆలయం వరకు రథయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వార్లకు మంగళ హారతులు కొబ్బరికాయలు కొట్టి వారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, ఆలయ సిబ్బంది బెల్లి యాకయ్య, గూడూరు నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



# భాజపా మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**బాల్కొండ,తెలంగాణ ముచ్చట్లు:**

బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ కొత్త మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి వెల్లడించారు.

మండల ప్రధాన కార్యదర్శులుగా సోమ నరేష్ (ఉప్లూర్), సున్నం మోహన్ (కమ్మర్‌పల్లి) బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా సతీష్ (హాసకోత్తూర్), వెంకట్ రెడ్డి (చౌటుపల్లి), వర్ణం సంజన రాజేష్ (దమ్మన్నపేట్), లక్ష్మీ గంగాధర్ (నర్సాపూర్) నియమితులయ్యారు. కార్యదర్శులుగా ఆల్గోట్ బలరాం (కమ్మర్‌పల్లి), ప్రశాంత్ (కొనసముద్రం), రవి (ఇనాయత్‌నగర్), భాస్కర్ (కోనాపూర్) ఎంపికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా బద్దం స్వప్న (ఉప్లూర్), ఉట్నూర్ శివకుమార్, పసుపుల చంద్రమోహన్, శ్రీరాముల శ్రవణ్ (ముగ్గురు కమ్మర్‌పల్లి నుంచి), సంతోష్ (ఉప్లూర్), సక్కరం నర్సయ్య (బషీరాబాద్), వంశీ (చౌటుపల్లి), లక్మ రాజేష్ (హాసకోత్తూర్), గణేష్ (కోనాపూర్), బానోత్ ప్రశాంత్ (మానాల) బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపికైన సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, హిందూ ధర్మ పరిరక్షణ, రైతుల సంక్షేమం, పేదల అభ్యున్నతికి పనిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.



ప్రముఖ నాయకులైన ప్రధాని నరేంద్ర మోదీ, ఎంపీ అరవింద్, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అన్నపూర్ణమ్మల నేతృత్వంలో పార్టీ విజయ పథంలో సాగుతోందని పేర్కొన్నారు.

# ఈటెల ఇంటిపై దాడి కాంగ్రెస్ పెరికిపందచర్య

- **దొంగరి మహేందర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు**

**జనగామ,తెలంగాణ ముచ్చట్లు:**

బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ఇంటిపై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ పెరికిపందచర్యగా భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ వ్యాఖ్యానించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల ఎదుగుదల కొంతమందికి జీర్ణించలేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమని ఆయన ఆరోపించారు.

ఈటెల రాజేందర్ మల్కాజిగిరి వంటి కీలక స్థానం నుంచి గెలుపొందిన నాయకుడు కావడం కొందరిని అసహనానికి గురిచేస్తోందని, ముఖ్యంగా కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వంటి వారు గుండాల చేత దాడులు చేయించడాన్ని ఆయన ఖండించారు. రాజకీయ ఆరోపణలకు సమాధానం చెప్పలేక భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధ చర్యగా పేర్కొన్నారు.

బీజేపీ కార్యకర్తలు సహనంగా ఉంటున్నారని, కానీ మరలా ఇలాంటి దాడులు జరిగితే ప్రతి బీజేపీ కార్యకర్త, వెయ్యిమంది కాంగ్రెస్ కార్యకర్తలకు సమానంగా ప్రతిస్పందిస్తారని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార



పార్టీ నేతలు ఆలోచించి స్పందించాలని, జగ్గారెడ్డి వంటి నేతలు తమ వాక్చాతుర్యాన్ని నియంత్రించుకోవాలని సూచించారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకి ఇవ్వాలి: సిపిఎం డిమాండ్

- **కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి.**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**




స్థానిక సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవన్‌లో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు పథకం అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా ఇడ్ల విషయంలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోబడకుండా అధికారులు సంబంధిత లబ్ధిదారులకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కు ఇప్పటికే దరఖాస్తులు తీసుకునే ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో లబ్ధిదారులను గుర్తించి తక్షణమే వారికి రుణ సౌకర్యం అందే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ఆరుగారెంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇస్తామని ₹2000 రూపాయలు పెన్షన్ను 4000 ఇస్తామని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ, రైతుబంధు ఇస్తామని వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని, హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నెరవేర్చని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ, రెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, చలమాల విట్టల్ రావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సిపిఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, సిపిఎం నాయకులు తన్నీరు కృష్ణార్జునరావ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదేశం మేరకు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.పెద్దమందడి మండల మద్దిగట్ల గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి లక్ష్మి భర్త పేరు శివారెడ్డి అనారోగ్యం కారణంగా ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోగా 56,000 / రూపాయల చెక్కును బాధితునికి సోమవారం అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మద్దిగట్ల గ్రామ మాజీ సర్పంచ్ చెన్న కేశవులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- **వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా కలెక్టరేట్ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి ఫిర్యాదలను స్వీకరించారు.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ.. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పంజాగుట్ట ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి ఫిర్యాదులను మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 66 వచ్చాయి ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,వనపర్తి జిల్లా అదునపు ( రెవిన్యూ) కలెక్టర్ వెంకటేశ్వర్లు,వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా డి ఆర్ డి అధికారియాలు ఉమాదేవి.వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్,వనపర్తి జిల్లా కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఫిర్యాదు దారులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహా రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం స్కూల్ తండా లో జరిగిన మైదా గోపాల్ నాయక్ కుమారుడు ఎం రమేష్ & లావణ్య నిశ్చితార్థానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు వేణు యాదవ్, మాజీ ఎంపీపీ దయాకర్, సీనియర్ నాయకులు చిత్తూరు కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలు వలన దొంగతనాలు అరికట్టవచ్చు

- పెద్దమందడి ఎస్ఐ శివకుమార్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

సీసీ కెమెరా వలన దొంగతనాలు అరికట్టవచ్చని పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం ఆవరణంలో శివాజీ యూత్ ఆద్వర్యంలో సీసీ కెమెరాలపై ఎస్సై శివకుమార్ అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలకు దాతలు ముందుకు రావాలని ఎస్ఐ శివకుమార్ గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలోని సిసి కెమెరాలు పెట్టడం వల్ల దొంగతనాలు అరికట్టవచ్చు గ్రామంలో భద్రత ఉంటుందని వారు అన్నారు.బయటివారు ఎవరన్నా దొంగతనం చేస్తే సీసీ కెమెరాలు నుండి నేరస్తులను గుర్తించని అన్నారు.గ్రామంలోని సిసి కెమెరాలు బిగిస్తే నేరాలు తగ్గుతావ్ అన్న అన్నారు సీసీ కెమెరాల కోసం గ్రామంలోని దాతలు ముందుకు రావాలని వారు కోరారు త్వరలోనే గ్రామంలోని సీసీ కెమెరాలు బిగించాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోని సిసి కెమెరాలు బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని చత్రపతి శివాజీ యూత్ సభ్యులు,మరియు కొన్నూరు శ్రీనివాసరెడ్డి,అశోక్ రెడ్డి కొర్రపాటి సుదర్శన్, గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి, కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, గోపాల్ నిరంజన్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వినతులను స్వీకరించిన కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార చర్యలు చేపట్టేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో ప్రజలు హాజరై తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు. కలెక్టర్ ప్రావీణ్య వాటిని ఆత్మీయంగా స్వీకరించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు చేసిన 95 వినతులను శీఘ్ర పరిష్కారానికి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్లు వై.వి. గణేష్, మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై స్పందించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి సమన్వయపూరిత చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

- ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి ప్రాంతాల్లో వివాహ కార్యక్రమాలకు హాజరు

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సోమవారం ములుగు జిల్లా పరిధిలోని పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు రసుపుత్ సీతారాం నాయకు కూతురి వివాహానికి మంత్రి హాజరయ్యారు. అనంతరం ములుగు పట్టణంలో లీలా గార్డెన్‌లో జగ్గాని రఘువీర్ కుమార్తె వివాహంలో పాల్గొన్నారు. అదేవిధంగా మల్లంపల్లి మండలంలోని శ్రీ నగర్‌కు చెందిన కామ రమేష్‌కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వరంగల్ పర్యటనకు సిద్ధమైన విదేశీ సుందరీమణులు

-వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ సందర్శనకు ఏర్పాట్లు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు ఈ నెల 14న వరంగల్ పర్యటనకు వస్తుండటంతో జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టింది. హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా హరిత కాకతీయ హోటల్, వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద జరిగే కార్యక్రమాల విషయమై అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సందర్శనా ప్రదేశాల్లో ప్రవేశం, నిష్కమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్లు వంటి అంశాలపై ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులతో కలిసి సమీక్ష జరిగింది.

పర్యటన షెడ్యూల్ ప్రకారం సుందరీమణులు హైదరాబాదులోని హరిత కాకతీయ హోటల్ నుండి సాయంత్రం 4:35 గంటలకు హనుమకొండకు చేరుకుంటారు. అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయానికి వెళ్లి (5:45-6:25), అనంతరం ఖిలా వరంగల్ సందర్శించి (6:40-7:35) మళ్లీ హోటల్‌కు తిరిగి చేరుకుంటారు. రాత్రి 9 గంటలకు హైదరాబాద్ బయలుదేరనున్నారు. ఈ పరిశీలనల్లో వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, పర్యాటక శాఖ, పోలీస్ అధికారులు, ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## సరస్వతీ పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ గడ్డం వంశీ

- భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**భూపాలపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**



కాళేశ్వరం ప్రాంతంలో జరగనున్న సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం పరిశీలించారు. మరికొన్ని రోజుల్లో పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పెండింగ్ పనులను తక్షణమే పూర్తిచేయాలని అధికారులను ఎంపీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సరస్వతీ పుష్కరాలకు హాజరుకానున్నారు. ఆయన పర్యటన సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి" అని సూచించారు.

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. యూపీలో జరిగిన మహాకుంభమేళా తరహాలోనే, మరింత వైభవంగా సరస్వతీ పుష్కరాలు నిర్వహించాలన్నదే ప్రభుత్వం దృష్టి అని తెలిపారు.

"కుంభమేళా కంటే పది రెట్లు గొప్పగా సరస్వతీ పుష్కరాలను నిర్వహిస్తాం. ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షాకు పుష్కరాల ఆహ్వానం పంపుతాం. మోదీ కూడా వచ్చి కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించాలని కోరుతున్నాం," అని ఎంపీ పేర్కొన్నారు.



## వేగంగా సాగుతున్న న్యూ శాంతినగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం

- పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ డివిజన్‌లోని న్యూ శాంతినగర్ బస్తీలో రూ.55 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఈ నిర్మాణ పనులను ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి స్లాబ్ పనుల పురోగతిని సమీక్షించిన కార్పొరేటర్, పనులను నాణ్యతతో పాటు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఏఈ మౌనిక, కాలనీ అధ్యక్షుడు గంట చెంద్రా రెడ్డి, లఖన్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సైదులు, చారీ, వెంకటేష్ గుప్తా, కుమారస్వామి, అమర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, పరుశురాం, మచ్చ గిరి, ధనలక్ష్మి, భవానీ, రాణి, మమతా, విజయ్ కుమార్, సురేష్, ప్రశాంత్, కుశంగళ సత్తి, అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ, అల్వలా భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- రావీర్యాల గ్రామంలో వ్యవసాయ అవగాహన సదస్సు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు సోమవారం రావీర్యాల గ్రామంలో ప్రత్యేకంగా వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌కు చెందిన నీటి యాజమాన్య విభాగం, సహజ వనరులు-పర్యావరణ విభాగాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త రేవతి, శాస్త్రవేత్త కస్తూరి రాజమణి, వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, సహాయ అధికారి సోనిశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చలువేంద్రంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

**పంటలపై శాస్త్రీయ అవగాహన**

రైతులను ఉద్దేశించి శాస్త్రవేత్త కస్తూరి రాజమణి మాట్లాడుతూ, ఎరువుల వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. "యూరియా, పొటాష్, డీఏపీ వంటి ఎరువులను తగిన మోతాదులోనే వాడాలి. కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని నివారించాలి. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలి," అని సూచించారు.

పశువుల ఎరువు, పచ్చిరొట్టె విత్తనాల వాడకం ద్వారా ప్రకృతిసహజంగా నేల ఉత్పాదకతను పెంచుకోవచ్చని వివరించారు.

**నీటి యాజమాన్యం పై అవగాహన...**

శాస్త్రవేత్త రేవతి మాట్లాడుతూ, నీటి వనరులను సరైన రీతిలో వినియోగించుకోవాలని, డ్రిప్ పద్ధతులను అనుసరించాలన్నారు. చెట్లను నాటడం, పంట మార్పిడి, సాగు ఖర్చుల తగ్గింపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

**ప్రభుత్వ లక్ష్యాలపైనా చర్చ...**

ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ, "రైతు ఎడిసిన రాజ్యంలో వ్యవసాయం అభివృద్ధి చెందదని సీఎం రేవంత్ రెడ్డి గారు పేర్కొన్నారు. అందుకే అధికారులే కాక శాస్త్రవేత్తలను కూడా రైతుల వద్దకు పంపిస్తున్నాం," అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకరన్న సూచనలతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ డైరెక్టర్ వెంకట నరసింహా రెడ్డి, ధీమ నీలైయ్య, మాజీ సర్పంచ్ శివకుమార్, రవి, రామకృష్ణ రెడ్డి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై శాస్త్రవేత్తల సూచనలు తెలుసుకున్నారు.

మంగళవారం-13- మే 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేవరకు పోరాటం ఆగదు

- సూర్యాపేట కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా హెచ్చరిక

**సూర్యాపేట,తెలంగాణ ముచ్చట్లు:**

రాబోయే పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజకీయ రిజర్వేషన్ కల్పించేవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై 'చావో రేవో' పోరాటం కొనసాగుతుందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ప్రకటించారు.
సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన సోమవారం జరిగిన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో గిద్దె రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల భావోద్వేగాలతో చెలగాటం ఆడుతోందన్నారు. వికలాంగుల పింఛన్లు రూ.6000కు పెంచడం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ, ప్రత్యేక శాశ్వత వికలాంగుల సంక్షేమ శాఖ ఏర్పాటు, పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీలను అమలు చేయకుండా ఎన్నికల బాట పట్టితే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా గల్లంతు చేసేలా ఉద్యమ కార్యాచరణ ఉధృతమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి, నేతలు వీరమ్మ, బిక్షం, ఉప్పునూతల నరసయ్య, మట్టపల్లి పూలమ్మ, ఆరూరి బాబు, నరేష్ రెడ్డి, కొండ సైదులు, మున్న మధు యాదవ్, సోమయ్య యాదవ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ధిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్ధిక తోడ్పాటు అందిస్తున్నాం

- కూసుమంచి మండల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగాలేదని ఐనప్పటికీ వాటిని సరిచేసుకుంటూ పేదలకు ఆర్ధిక తోడ్పాటు అందిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 14మంది లబ్ధిదారులకు సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కుల పంపిణీ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, భవిష్యత్తులోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# మసీదుల అభివృద్ధికి తోడ్పాటు..

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పాలేరు నియోజకవర్గంలోని మసీదుల అభివృద్ధి కోసం, వాటి మరమ్మతులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు వెచ్చించి, తోడ్పాటు అందించేందుకు కృషిచేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 18 మసీదుల అభివృద్ధి కోసం ఒక్కో మసీదుకు రూ. లక్ష చొప్పున ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి చెక్కులను అందించారు.




# అక్రమ ఫైనాన్స్, ఆనాధికార చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో పోలీసులు సోదాలు

- వ్యాపారుల నుండి 120 ఖాళీ బ్యాంక్ చెక్స్, 570 ప్రాంసరీ నోట్లు, 38 బాండ్లు స్వాధీనం
- ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రవేటు చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 11 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు లక్షల విలువ చేసే 120 ఖాళీ బ్యాంక్ చెక్స్, 570 ప్రాంసరీ నోట్లు, 38 బాండ్లు లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహుకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు.

# రామప్ప సమీపంలో ఓపెన్ కాస్ట్ గనులను ఒప్పుకోం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బ్లాస్టింగ్‌లతో ఆలయం దెబ్బతినే ప్రమాదం
- రైతులు, ప్రజలు చనిపోతున్నా మంత్రి సీతక్క స్పందించకపోవడం బాధాకరం

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప దేవాలయం సమీపంలో బొగ్గు తవ్వకాల కోసం ఓపెన్ కాస్ట్ గనుల ఏర్పాటుకు నిరసనగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గళం ఎత్తారు. రామప్ప రామలింగేశ్వర ఆలయ దర్శనం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ఆలయం నుంచి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో గనుల బ్లాస్టింగ్‌లు జరగడం వల్ల దేవాలయం నిర్మాణాన్ని భవిష్యత్తులో తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉందని అన్నారు.
2012లోనే అటువంటి ప్రయత్నాన్ని కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా తీవ్రంగా వ్యతిరేకించారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా గనుల ఏర్పాటును అడ్డుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే ప్రయత్నం ప్రారంభమవుతుండటం బాధాకరమని వ్యాఖ్యానించారు.



ఈ నేపథ్యంలో యునెస్కో గుర్తించిన ఆలయాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీలపై చూపుతున్న శ్రద్ధ రామప్ప ఆలయంపై లేదని విమర్శించారు. మంత్రి సీతక్క కూడా ప్రాంత ప్రజల జీవితాలు బలికొంటున్నా స్పందించకపోవడం గమనార్హమన్నారు. వరదలతో పంటలు నాశనం కావడం, రైతులు చనిపోవడం, పథకాలు అందక ప్రజలు బాధపడడం వంటి విషయాల్లో ఆమె నిశ్చలంగా ఉండడాన్ని ఆమె బాధ్యతారాహిత్యంగా అభివర్ణించారు.

**నాంచారమ్మ ఆలయానికి ప్రభుత్వ సహకారం కల్పించాలి**

రామానుజపురంలోని నాంచారమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, అక్కడి ఎరుకల సామాజిక వర్గంతో సహపంక్తి భోజనాలు చేశారు. ఆలయం నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. 800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మంత్రి సీతక్క చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.
బీఆర్ఎస్ పాలనలో ఎరుకల జాతర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, కులానికి చెందిన యువత పారిశ్రామిక రంగంలో ఎదగేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన 'ఎరుకల ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' పథకాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు, జిల్లా నేతలు పాల్గొన్నారు.




# నర్సుల సేవలు ఎనలేనివి..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వైద్యవృత్తిలో నర్సులు అందించే సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. అశ్వారావుపేటలోని ప్రభుత్వ ప్రాతీయ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవానికి హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యుల తర్వాత.. అంతటి సేవలు నర్సులు అందిస్తారని.. వారికి ఎప్పుడూ అండగా ఉంటానని అభయమిచ్చారు. ఇటీవలి యుద్ధం లో వీర మరణం పొందిన అమర సైనికులకు కొవ్వొత్తులు ముట్టించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

- 6 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ ల ఏర్పాటు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు. తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు.
అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.



అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్ కె. సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సౌడ రమేష్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**


భారతీయ జనతా పార్టీ జనగాం జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్‌ను కలిసి ఆశీర్వాదం పొందారు. అనంతరం బీజేపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రమేష్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, నాయకులు భాగాల నవీన్ రెడ్డి, పెద్దోజు జగదీష్, రవిరాజా తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామ మాజీ సర్పంచ్ మొగిలి కుమార్తె వివాహం గూడెప్పాడ్‌లోని ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో శుభప్రదంగా జరిగింది. ఈ వేడుకకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన భర్త డాక్టర్ నజీర్‌తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహానికి హాజరైన అతిథులతో ఎంపీ కావ్య సాదరంగా పలుకరిస్తూ,వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్థులు పెద్దఎత్తున హాజరై వధూవరులకు ఆశీర్వాదాలు అందజేశారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
బుధవారం - 07 - మే - 2025

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృథా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం. అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్లు పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి. తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు. ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి. మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి. పసితనం నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వారి సొంత లైబ్రరీ ఏర్పాటు చేసుకొనేలా సహాయపడాలి. భారతీయ సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలి.

# అరుదైన గొప్ప సినిమా 'ఫూలే'



'ఫూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరంపర సాగుతున్న దశలో 'ఫూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం ఫూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా ఫూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ ఆత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా ఫూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, ఫూలే రచనలు కూడా వందేళ్లు దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటులోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా ఫూలే కు' నేటి 'ఫూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'ఫూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహదేవన్ స్త్రీ విద్య పట్ల ఫూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు ఫూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడిరచారు. 19వ శతాబ్ధంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకు డు మెలుకువ చూపాడు. ఫూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై ఫూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు ఫూలే చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పులపై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా ఫూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళ్లుగా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని ఫూలే చెప్తారు. ఫూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. ''గులాంగిరి'' ముగింపులో ఫూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ ఫూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు.

ఫూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడిరచి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్‌గా 'జెఓటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే ఫూలే చేపట్టారు.పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకెక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్లిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. ఫూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని ''మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?'' అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. ఫూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, ఫూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెడ్తారు. అది వాస్తవ విరుద్ధ భావన. ఫూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు. 'గులాంగిరి'లో ఫూలే భారతీయులను రెండే తరగతులుగా ప్రతిపాదిస్తారు. ఒకటి బ్రాహ్మణులు కాగా, రెండవ వారు క్షత్రియులని అంటారు. ఆర్యులైన బ్రాహ్మణులు, బయటి నుండి వచ్చిన వారు. బ్రాహ్మణులు కాని వారంతా క్షత్రియులు దేశ మూలవాసులు అని విశ్లేషిస్తారు. శవాలను పూడ్చడం దక్కన్ సంస్కృతి. తగలబెట్టడం ఆర్యుల ఆచారమని చెప్పారు. ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్తే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు ఫూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. వందల కోట్లు హీరోకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది మట్టి తప్ప. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలకు ఆశించిన లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చడంలో, మతపర భావోద్వేగాలు రెచ్చగొట్ట డంలో మాత్రం అలాంటి సినిమాలు చాపకింద నీరులాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది. సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం, అపనే ఇప్పుడు జరుగుతుంది. భవిష్యత్‌లోనూ జరుగుతుంది అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావాహం.

# తొలి వార్తా హరుడు...

నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారిణి, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక ''ఆదర్శ పాత్రికేయుడు''. మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిధి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిధినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను ''కలహ భోజనుడు'' గా ''కలహ ప్రియుడు'' గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. ''యదార్ధవాది లోక విరోధి''. ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రథమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది.మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింపగలుగుతున్నానని చెప్పాడు.



పూర్వ కల్పంలో నారదుడు వేద విదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్ధానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్షదుడవై నన్ను పొంద గలవు. నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు. అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునుల తోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు. మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి.. వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచ గల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్ధ కామ మోక్షముల యధార్ధ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్య యోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోకహితకారి. వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్థం, ఉత్తరార్థం అని రెండు భాగాలు ఉన్నాయి. పుర్వార్థం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్థంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్పబడిరది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




## మే 17 నుంచి ఐపీఎల్ పునః ప్రారంభం..

# జూన్ 3న ఫైనల్

భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్‌ను బీసీసీఐ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. పరిస్థితులు కాస్త చక్కబడటంతో ఐపీఎల్ (IPL) 2025లో మిగిలిన 17 మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను బోర్డు విడుదల అయింది. మే 17 నుంచి మ్యాచ్‌లు తిరిగి ప్రారంభంకానున్నాయి. ఫైనల్‌తో సహా లీగ్ స్టేజ్‌లో 13, ప్లేఆఫ్స్ 3 మ్యాచులు జరగనున్నాయి. మొత్తం ఆరు వేదికల్లో (బెంగళూరు, జైపూర్, ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ, అహ్మదాబాద్) మ్యాచ్‌లు జరుగుతాయి. భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం బీసీసీఐ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. మే 29 క్వాలిఫయర్ 1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు. అయితే, ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలు ఇంకా ఖరారు చేయలేదు.

రెండు ఆదివారాలు డబుల్ హెడ్డర్లు మ్యాచ్‌లు ఉంటాయి. పంజాబ్ ఢిల్లీ మ్యాచ్ మధ్యలోనే ఆగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌ను కూడా నిర్వహించనుంది. అయితే, మళ్లీ మొదటి నుంచి నిర్వహిస్తారా? లేకపోతే అప్పటికే ఒక ఇన్నింగ్స్ కొనసాగుతోంది. దానిని అలాగే కొనసాగిస్తారా? అనేది స్పష్టం చేయలేదు.

# రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ

విరాట్ కోహ్లి తన మనసులో మాటకే కట్టుబడ్డాడు... టెస్టు క్రికెట్ నుంచి తప్పుకోవాలనుకున్న తన నిర్ణయంపై ఎలాంటి పునరాలోచన చేయలేదు... అతడిని ఒప్పించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. టెస్టుల నుంచి రిటైర్ అవుతున్నట్లు కోహ్లి సోమవారం అధికారికంగా ప్రకటించాడు. భారత టెస్టు క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా, సారథిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అతను 14 ఏళ్ల కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం త్వరలోనే టీమ్‌ను సెలక్టర్లు ప్రకటించనున్న నేపథ్యంలో తన రిటైర్మెంట్ సమాచారాన్ని ముందుగానే బీసీసీఐకి తెలియజేయడం సరైందని విరాట్ భావించాడు. ఈ నిర్ణయం తీసుకోవడం కష్టంగానే అనిపిస్తున్నా అది సరైందేనని అతను పేర్కొన్నాడు. 2011 జూలైలో కింగ్‌స్టన్ వేదికగా వెస్టిండీస్‌తో తన తొలి టెస్టు ఆడిన కోహ్లి... 2025 జనవరిలో సిడ్నీలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. గత ఏడాది వరల్డ్ కప్ విజయం తర్వాత టి20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయిన కోహ్లి ఇకపై వన్డేల్లోనే కొనసాగనున్నాడు. గత మంగళవారం రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా, ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలోనే స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడంతో తక్కువ వ్యవధిలో ముగ్గురు భారత సీనియర్లు ఈ ఫార్మాట్ నుంచి నిష్క్రమించినట్లయింది.

**ఎందుకీ వెనకడుగు?**


రోహిత్ టెస్టులకు గుడ్‌బై చెబితే పెద్దగా ఆశ్చర్యం అనిపించలేదు గానీ ఇప్పుడు కోహ్లి అనూహ్యంగా రిటైర్మెంట్ అనేశాడు. నిజానికి సవాళ్లను ఎదుర్కొనేందుకు కోహ్లి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు. కీలకమైన ఇంగ్లండ్ పర్యటన కోసం అతను కూడా సన్నద్ధమైనట్లు కనిపించింది. ఆస్ట్రేలియా టూర్ ముగిసిన తర్వాత ఐపీఎల్ ఆరంభానికి ముందు తన టెస్టు బ్యాటింగ్ లోపాలను సరిదిద్దుకునేందుకు ఎర్ర బంతితో సంజయ్ బంగర్ పర్యవేక్షణలో అతను తీవ్రంగా సాధన చేయడాన్ని బట్టి చూస్తే ఇప్పటికిప్పుడు టెస్టుల నుంచి తప్పుకోడని అర్థమైంది. అతని అద్భుతమైన ఫిట్‌నెస్ ఒక కారణం కాగా, ఇంగ్లండ్‌లో తన అనుభవంతో జట్టుకు మార్గదర్శిగా నిలిచే సత్తా అతనిలో ఉంది.




రిటైర్మెంట్‌పై సరైన కారణంగా బయటికీ ఎవరికీ తెలియకపోయినా... వేర్వేరు కారణాలు అతడిని రిటైర్మెంట్ వైపు నడిపించాయి. తాను ఆశించినప్పుడు టెస్టు కెప్టెన్సీ మళ్లీ ఇవ్వకపోవడంతో నిరాశకు గురయ్యాడనని చెబుతున్నా... నాయకత్వం లేకపోతే ఆడలేనని చెప్పే తక్కువ స్థాయి కాదు అతనిది. జట్టు కోసం వంద శాతం శ్రమించే అతనికి ఇది పెద్ద విషయం కాదు. అయితే ప్రస్తుత స్థితిలో కొన్ని అంశాలు అతను తప్పుకోవడానికి కారణంగా కనిపిస్తున్నాయి. ఇంగ్లండ్ సిరీస్‌తో కొత్తగా 2025-27 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ సైకిల్ మళ్లీ మొదలవుతోంది. వచ్చే రెండేళ్ల పాటు కోహ్లి కొనసాగడం కష్టం కావచ్చు. యువ ఆటగాళ్లతో ప్రణాళికలు రూపొందించుకునే విధంగా తాను తప్పుకోవడమే సరైందని అతను భావించాడు.

---



# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు నారాయణపేట, ములుగు, కామారెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, మనం ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సానుకూలంగా ఉన్న దరఖాస్తుల ఆమోదం భూ భారతి పోర్టల్ ద్వారా అందించాలని అన్నారు.

భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1726 సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, వీటిలో 1179 స్క్రూటిని చేశామని, వారం 10 రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1498 దరఖాస్తులలో 581 దరఖాస్తులు పరిశీలించి 146 ఆమోదించి, 435 తిరస్కరించామని అన్నారు.

తిరస్కరించిన ప్రతి దరఖాస్తుకు సరైన కారణం ఉందని అన్నారు. 172 దరఖాస్తులకు డాక్యుమెంట్లు లేని కారణంగా, పొజిషన్ లేకుండా భూమి లేకుండా పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు, మైనింగ్ కు లీజుకు ఇచ్చిన భూముల పట్టా కోసం వచ్చిన దరఖాస్తులు వంటి కారణాలతో తిరస్కరణ జరిగిందని అన్నారు. ఆర్.ఎస్.ఆర్. వేరియేషన్ ఉన్న 315 సర్వే నెంబర్ల పరిశీలన తర్వాత 112 సర్వే నెంబర్ల సమస్యలను డెస్క్ వర్క్ తో పరిష్కరించామని, మిగిలిన వాటికి క్షేత్ర స్థాయి సర్వే అవసరం ఉందని అన్నారు. రాబోయే 10 రోజుల్లో సర్వే పూర్తి చేసి భూ సమస్యలు పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టామని, 94 అసైన్మెంట్ దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు పొజిషన్ చెకింగ్, ఆర్.ఎస్.ఆర్. సమస్యలకు సర్వే చేయాల్సి ఉందని, వీటిని 10 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహారావు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- ఫీల్డ్ లోకి వెళ్లి అధికారులు పరిశీలించి ఇవ్వాలి
- 59వ డివిజన్ దానవాయిగూడెం బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దామాల రవి

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:



ఖమ్మం పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెం నందు నివసిస్తున్నటువంటి నిరుపేదలకు గుర్తించి ఇండ్లు లేని వారికి రాజకీయ జోగ్యం లేకుండా అధికారులు ఫీల్డ్ సర్వే చేసి ఇండ్లు కేటాయించాలి . మరియు రేకులు వేసుకొని గోడల వలె బారకాలు కట్టుకొని కుటుంబాలు నివసిస్తున్నటువంటి వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని 59వ డివిజన్ దానవాయిగూడెం బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దామల రవి అన్నారు. సోమ వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 59వ డివిజన్ దానవాయిగూడెం నందు ఇందిరమ్మ ఇండ్ల కోసం 1300 మంది అప్లికేషన్ దరఖాస్తులు చేసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు 66 ఇండ్లను మాత్రమే సెలక్షన్ చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులకి అనుకున్న వాళ్లకే అధికార పార్టీ వారికి ఇస్తున్నారని దామల రవి అన్నారు. వచ్చిన లిస్ట్ పేర్లను అధికారులు పరిశీలించిన దగ్గరకు వెళ్లి చూచి ఆ ఇండ్లను చూసిన తర్వాత వచ్చిన పేర్లను సెలెక్ట్ చేయాలి లేకుండే ఇండ్లు లేని పేదవారికి అన్యాయం జరుగుతుంది. ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం కోరినప్పటికీ ఇక్కడ ఉన్న లోకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాళ్ల సొంత నిర్ణయానికి తగ్గట్టుగా వారికి అనుకూలంగా ఉన్నవారికి ఇల్లు కేటాయిస్తు న్నారని రవి అన్నారు. ప్రభుత్వ పథకాలు ముందు నిరుపేదలకు అందాలనీ రవి డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా తీర్మానాలు చేసుకొని ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయిస్తూ, అర్హులకు అన్యాయం చేస్తున్నారని దామాల రవి అన్నారు. గూడు లేని నిరుపేదలు గత రెండు సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తుండగా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయించుకుంటూ గతంలో భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి పలు ప్రమాదాల్లో ఇల్లు కాలిపోయిన వారికి గుడిసెల్లో నివాసం ఉంటుగూడు లేక నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న వారికి సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా అధికారం ఉన్నదని అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు, ఇంత జరుగుతున్న అధికారుల సైతం నోరు మెదపకుండా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ అర్హులను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హులైన వారినిఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కరకట్ట కట్టే విషయంలో కూడా కూడేలు జాతర వరకే కరక టకటాలని డిమాండ్ చేశారు.మొన్న మున్నేరు వరదలకి మునిగిపోయిన 50 గజాలల్ల ఇండ్లకు మొదటి విడతలో 15 నుండి 20 ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ సమస్య కూడా తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు అమలు కావట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# పాలకుర్తి పట్టణానికి నూతన విద్యుత్ వసతులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- లోడ్ తగ్గించి, నిరంతర సరఫరాకు ప్రభుత్వం చర్యలు

పాలకుర్తి,తెలంగాణ ముచ్చట్లు:

పట్టణానికి మెరుగైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నాలుగు కొత్త ట్రాన్స్ఫార్మర్లను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సోమవారం ప్రారంభించారు. 25 కేవీఏ ట్రాన్స్ఫార్మర్‌ను ఫైర్ స్టేషన్ సమీపంలో, 63 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను బైపాస్ రోడ్డులో, ఎస్సీ కాలనీ మరియు కార్మెల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్ఫార్మర్లు ఆయా ప్రాంతాల్లో అధికంగా ఉండే లోడ్‌ను తగ్గించడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాకు దోహదపడనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ, వేసవి కాలంలో విద్యుత్ వినియోగం పెరుగుతోందని, పాత ట్రాన్స్ఫార్మర్లు ఓవర్‌లోడ్‌కు గురవుతున్న నేపథ్యంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు అనివార్యమైందన్నారు. తక్కువ వోల్టేజ్ సమస్యలు నివారించడంతో పాటు విద్యార్థులు, చిన్న వ్యాపారులు, ఇంటి వినియోగదారులకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాలు విస్తరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల నాయకులు గిరగాని కుమార స్వామి, బైరు భార్గవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in